పల్లవి. శృంగార శ్రీపతి, మంగళాకారుడు,
మంగమ్మ నాథుడు, మిము బ్రోవు గాక. ॥శృంగార॥

అనుపల్లవి. గంగమ్మ జనకుడు, గోవింద దేవుడు,
అంగాంగ పూజ గొని, రక్షించు గాక. ॥శృంగార॥

1. లింగ, బ్రహ్మ నుతుడు, లక్ష్మీ రమణుడు,
పొంగారు దయ జూపి, స్వస్థత నిచ్చి,
అంగాంగ మందు చైతన్యమిచ్చి,
పొంగారు వేగము సమకూర్చు గాక. ॥శృంగార॥

2. అంగరాగ ప్రియుడు, సింహాచలేశుడు, జన
కాంగజ ప్రియుడు, సరసిజ నాభుడు, స
ర్వాంగ రక్షకుడు, శ్రీ శ్రీనివాసుడు,
అంగదము మీకు చేకూర్చు గాక. ॥శృంగార॥

3. అంగారకాది పంచ భూత బ్రహ్మ,
మంగళ, సూర్యాది నవగ్రహ కారి,
బంగరు మందిర తిరుమల వాసుడు, ఉ
త్తుంగ ఆరోగ్య మందించు గాక. ॥శృంగార॥

**రమాకాంతరావు చాకలకొండ** **శనివారం, 16 నవంబర్ 2013**

**అంగరాగము = చందనము, జనకాంగజ = జనకుని కూతురు, అంగదము = ఉత్సాహము**

**ఉత్తుంగ = చాల పొడవు, కల కాలము**

Visit: http://ramakantha.com /
http://lordbalajisongs.com/